# పనిచేసే వారికి పట్టం కట్టాలి

- అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్ సర్కారే..
- కేవలం పదేండ్లలోనే 60 ఏండ్ల ప్రగతి
- 22 రోజులు పనిచేస్తే.. 24 గంటలు అందుబాటులో ఉంటా
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- హన్వాడ మండలంలో ఇంటింటి ప్రచారం
- బీఆర్‌ఎస్‌లో చేరిన 250 మంది బీజేపీ, కాంగ్రెస్ నేతలు



గుడిమాల్కాపూర్‌లో ప్రచారం చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ, నవంబర్ 8 : కాంగ్రెస్ ప్రభుత్వం 60ఏండ్లు అధికారంలో ఉండి చేయని అభివృద్ధి పదేండ్లలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేసి చూపించామని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని టంకర, గుడిమాల్కాపూరం, రాంనాయక్‌తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో బీఆర్‌ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిపై చర్చ పెట్టాలని కార్యకర్తలకు వివరించారు. చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రజలు మోసపోకుండా ఆలోచించి పని చేసేవారికి పట్టం కట్టాలన్నారు. సౌభాగ్యలక్ష్మి కింద ప్రతి మహిళకు నెలకు రూ 3వేలు అందిస్తామని, మహిళలకు ప్రతి నెలా రూ.3వేల జీవనభృతి, రూ.5లక్షల ఆరోగ్యశ్రీ నిధి రూ.15లక్షలకు పెంపు, ఒక్కో వ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యంతోపాటు నెలకు రూ5వేల పింఛన్ అందిస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. 22 రోజులు నా కోసం పనిచేస్తే మీ కోసం 24గంటలు అందుబాటులోనని ఉంటానన్నారు.

**బీజేపీ, కాంగ్రెస్ నాయకుల చేరికలు..**

మండలంలోని టంకరలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్, బీజేపీకి చెందిన బొంగురాజు, మల్లేశ్, నరేశ్, శ్రీను, వెంకటేశ్, నాగరాజ్‌తోపాటు మరికొందరు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, ఎంపీపీ బాలరాజు, జెడ్పీటీసీ విజయనిర్మల, రామణారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కారుణాకర్‌గౌడ్, సర్పంచులు అచ్చన్న, బాలాగౌడ్, మాగ్యనాయక్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటయ్య, కృష్ణయ్యగౌడ్, ఎంపీటీసీ లక్ష్మమ్మ, నాయకులు లక్ష్మయ్య, జంబులయ్య, శివకుమార్, శ్రీనివాసులు, వడ్లశేఖర్, బాలయ్య, యాదయ్య, నరేందర్, హరిచందర్, చెన్నయ్య, జహంగీర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.




మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

**బీఆర్‌ఎస్‌లో చేరికలు..**

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 8 : నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కొనసాగేందుకు బీఆర్‌ఎస్‌లోకి వలసలు వస్తున్నారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బుధవారం న్యూటౌన్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణ టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనుచ 100మంది, జిల్లా వంట కార్మికుల సంఘం అధ్యక్షుడు కాలె నరేందర్, శివకుమార్, రహీం, షకీల్ ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 50మంది, టీడీగుట్టకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు చిన్న ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 100మంది మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మహబూబ్‌నగర్ సోమ వంశీ ఆర్య క్షత్రీయ సమాజ్ (నాండ్ల సంఘం) సంఘం నాయకుడు సుభాశ్‌రావు ఆధ్వర్యంలో ప్రతినిధులు మంత్రిని కలిసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాండ్ల సంఘం నాయకులు అంబాశంకర్, సతీశ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# కడుపులో పెట్టుకొని చూసుకుంటాం..

- బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి పరుగులు
- అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టో అమలు
- అర్హులకు రూ.400కే సిలిండర్ పంపిణీ
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్, నవంబర్ 8 : సీఎం కేసీఆర్ ఆశీస్సులతో జడ్చర్ల నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని, అభివృద్ధిని చూసి తనను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 10, 11వ వార్డుల్లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మొదటగా బాబానగర్‌కాలనీ నుంచి ప్రచారాన్ని ప్రారంభించగా, ప్రజలు మంగళహారతులతో పూలుచల్లుతూ స్వాగతించారు. అందరినీ ఎమ్మెల్యే ఆప్యాయంగా పలుకరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాకే తాగునీళ్లు, కరెంటు కష్టాలు తొలగినయని మహిళలు ఎమ్మెల్యేకు వివరించారు. జడ్చర్ల పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు జరిగాయని, రూపురేఖలు మారిపోయాయని ప్రజలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో జడ్చర్ల నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధిలో ముందంజలోకి తీసుకెళ్లానని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.

**ఎంఐఎం నాయకుల ప్రచారం..**

సీఎం కేసీఆర్ పాలనలోనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతున్నదని ఎంఐఎం నాయకులు అన్నారు. పట్టణంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎంఐఎం నాయకులు జాకీర్‌అలీ, యాసర్, జావెద్, అజహార్, షకీల్, అన్వర్, ఇమ్రాన్, ఎండీ కవితోపాటు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు మాలిక్‌షాకీర్, కృష్ణారెడ్డి, రవీందర్, జాబేర్‌లతీఫ్, గడ్డం సాగర్, ప్రీతమ్, కాలేబ్, యాదిరెడ్డి, పెంటయ్య, ఇర్ఫాన్, కరాటే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలను బొందపెట్టాలి

- కాంగ్రెస్‌కు ఓటడిగే హక్కు లేదు..
- వాళ్లకు అధికారమిస్తే పథకాలన్నీ బంద్
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తున్న మహిళలు

మూసాపేట (అడ్డాకుల), నవంబర్ 8 : కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని, కారు గుర్తుకు ఓటు వేసి అన్నివర్గాల వారికి మంచి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి గెలిపించుకుందామని దేవరదక్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. బుధవారం అడ్డాకుల మండలంలోని కాటవరం, రాంచంద్రపూరం, వర్నె, ముత్యాలంపల్లి గ్రామాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీతతతఆర్‌కు మద్దతు తెలుపాలని కోరారు. ఎమ్మెల్యేకు గ్రామాల్లో ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ఓటు అడుగుతారని, వారు ఏ ఒక్కరినీ కూడా ఓటు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే మళ్లీ కరెంటు కష్టాలు వస్తాయని, రైతుబంధు బంద్ అవుతుందన్నారు. పింఛన్ తగ్గిస్తారని, కల్యాణలక్ష్మిని ఖతం చేస్తారన్నారు. సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. కారుగుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగార్జునరెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జయన్నగౌడ్, ఎంపీటీసీల సంఘం మండలాధ్యక్షుడు రంగన్నగౌడ్, మాజీ ఎంపీపీ ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

మక్తల్‌టౌన్, నవంబర్ 8 : రాష్ట్ర ఏర్పాటు తర్వాత తక్కువ కాలంలో ఊహించని అభివృద్ధి చేపట్టామని, ఆలోచించి ప్రజలు ఓటు వేయాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బీజేపీ మాగనూరు మండలాధ్యక్షుడు జయానందరెడ్డి, నాయకులు బుధవారం ఎమ్మెల్యే చిట్టెం స్వగృహంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే నేరడిగం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టెం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో 18ఏండ్లుగా ప్రజలకు సేవ చేస్తున్నామని, నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయం పనిచేస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు వెల్లడించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మక్తల్ గడ్డపై గులాబీ జెండాను ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ గుప్తా, రైతు సమన్వయ సమితి సభ్యురాలు చిట్టెం సుచరిత, బీఆర్‌ఎస్ నాయకులు ఆశిరెడ్డి, మాగనూర్, మక్తల్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

# కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుడే..

- కుట్రలకు తెరలేపుతున్న హస్తం నేతలు
- సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి
- నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి



ప్రచారంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ప్రజలు

కోయిలకొండ, నవంబర్ 8 : కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే కర్ణాటకలో ప్రజలను నట్టేట ముంచారని, తెలంగాణ ప్రజలను కూడా నాశనం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్లాబాద్, మల్లాపూర్, సురారం, బూర్గుపల్లి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణలో అందిస్తున్న 24గంటల విద్యుత్‌తో రైతులు సంతోషంతో వ్యవసాయం చేస్తున్నారని, పక్కన ఉన్న కర్ణాటకలో 5గంటలు కూడా విద్యుత్ ఇవ్వడం లేదన్నారు. పదేండ్లలోనే ఊహించని అభివృద్ధి చేశామని, కాంగ్రెస్ ఓర్వలేక ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే వాగ్దానాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, 60ఏండ్లు నమ్మి ఎంతో గోసపడ్డామన్నారు. పదేండ్లలోనే బీఆర్‌ఎస్ హయాంలో ఊహించని అభివృద్ధి చేసి అన్నివర్గాల ప్రజలకు అండగా నిలిచామన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందివ్వడమే ప్రధాన లక్ష్యమని, ఆ కల త్వరలో సాకారం కానున్నదన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరికలు..**

మండలంలోని ఆచార్యపూర్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సమన్వయ కర్త ఎస్.రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బి.కృష్ణయ్య, నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, మాదవరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మాదవులు, పార్థసారథి, రామకృష్ణ, మధు, కొండన్న, రాజురెడ్డి పాల్గొన్నారు.